ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 5 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 5-4-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

ఆంధ్ర తెలంగాణాలను కలిపి నూతన ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు

అమెరికా విదేశ సహాయం ఎక్కువ చేయాలి

సోవియట్ ఆర్థిక పోటీపై శ్రీ ట్రూమన్ హెచ్చరిక

న్యూయార్క్, ఏప్రిల్ 3: విదేశాలలో ఆర్థికంగానూ, రాజకీయంగానూ ప్రాభవం సంపాదించటానికి సోవియట్ యూనియన్ చేస్తున్న పోటీని ఎదుర్కోవాలంటే అమెరికా భారీ ఎత్తున విదేశాలకు ఆర్థిక సహాయం చేయాలి" అని అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రూమన్ నేడు ఓవర్సీస్ ప్రెస్ క్లబ్బులో మాట్లాడుతూ సూచించారు.

ప్రచ్ఛన్న యుద్ధంలో ఇంకా తమదే పైచేయిగా ఉన్నట్లు అమెరికా ప్రజలకు చెప్తూ ఐసెన్‌హోవర్ ప్రభుత్వం మసిపూసి మారేడుకాయ చేస్తున్నదని ఆయన విమర్శించారు.

విదేశాంగ మంత్రి డలెస్‌ని అతి తీవ్రంగా విమర్శిస్తూ, ఒక ప్రక్క కమ్యూనిస్టు ప్రమాదం ఎక్కువవుతుంటే, సోవియట్ విధానాలు దెబ్బతిన్నవనీ, దివాలాకోరుగా ఉన్నవనీ డలెస్ చెప్పటం అద్భుతంగా ఉన్నదని అన్నారు. విజయం లభించకముందే విజయం లభించినట్లు ప్రకటించటమే, చివరకు విజయం లభించటానికి అటంకంగా ఉంటుందని ఆయన హెచ్చరిక చేశారు.

"అసలు రిపబ్లికన్ ప్రభుత్వం సోవియట్ ఆర్థికపోటీని అర్థం చేసుకున్నట్లూ, దానిని ఎదుర్కొనేందుకు ఎంత కృషి చేయాలో ఊహించుకున్నట్లూ కూడా తోచదు" అని శ్రీ ట్రూమన్ వివరించారు.

ఆసియాలో కమ్యూనిస్టు విస్తరణను విమర్శించటంలో ప్రత్యేకత లేకపోలేదని అన్నారు.

"సోవియట్ నాయకులు తమలో పాలకుల మూలకారణాలను తొలగించ ప్రయత్నిస్తున్నా? లేక లోపాలకు జనకటి సంఘటనలు కారణమని తప్పును మరొకరి మీద వేసేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్నదే ప్రశ్న. నియంతృత్వం అన్నది ఒక్క వ్యక్తి నిర్వహించినా, కొంతమంది నిర్వహించినా ఒకటే" అని డలెస్ వ్యాఖ్యానించారు.

డలెస్ ప్రకటన

[illegible]

బడ్జెట్ రహస్యం వెల్లడి నేరం

ముగ్గురు బొంబాయి వ్యాపారులకు శ్రీ ముఖం

బొంబాయి, ఏప్రిల్ 3: 'బడ్జెట్ రహస్యం వెల్లడి' అభియోగంలో ముగ్గురు బొంబాయి వ్యాపారస్థులను ఢిల్లీలో ప్రత్యేక న్యాయాధిపతి ముందు హాజరు కావలసిందిగా ఎస్ప్లనేడ్ అడిషనల్ ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ జె. కె. రనే ఉత్తరువులు జారీ చేశారు. వీరు ముగ్గురూ 14వ తేదీ లోపల ఢిల్లీ న్యాయస్థానంలో హాజరై తమమీద ఉన్న నేరాలకు సమాధానం చెప్పుకోవాలని శ్రీ రనే ఆజ్ఞాపించారు.

బడ్జెట్ ప్రతిపాదనల ప్రతిని సంపాదించే ఉద్దేశంతో వీరు ముగ్గురూ ఢిల్లీలోని రాష్ట్రపతిభవనం ముద్రణాలయం ఫోర్మన్ యస్-యస్ జాక్ బ్సు కు లంచం యివ్వటానికి కూడుపుకానే జరిపారని పోలీసులు మేజస్ట్రేటుకు తెలియజేశారు.

పాక్ బెదిరింపులకు లొంగము

శ్రీ నెహ్రూ ప్రకటనపై కాశ్మీరులో హర్షోత్సాహాలు

జమ్ము, ఏప్రిల్ 3: జనవాక్యసేకరణపై భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనలో కాశ్మీరులో భవిష్యత్తు గురించిన ప్రజల అనుమానం [illegible]

హైకోర్టు హైదరాబాదులోనే ఉండాలని ఆంధ్ర శాసనసభలో తీర్మానం

ఒరిస్సా మధ్యప్రదేశ్ మహారాష్ట్ర మైసూరు మద్రాసులతో ఎల్లలసర్దుబాటుకు సంఘాలు అవసరం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

కర్నూలు, ఏప్రిల్ 4: నూతన రాష్ట్రానికి "ఆంధ్రప్రదేశ్" అని పేరు పెట్టాలనీ, ప్రభుత్వ కార్యస్థానం, హైకోర్టు హైదరాబాద్‌లో ఉంచాలనీ, తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రరాష్ట్రంలో లీనం చేసిన రాష్ట్రాన్ని నూతన రాష్ట్రంగా పరిగణించాలనీ, సూచనలు చేస్తూ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రాష్ట్రాల బిల్లుపై చర్చ సందర్భంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు రాష్ట్రాలతో సరిహద్దులకోసం సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించాలని భారత ప్రభుత్వాన్ని కోరాలనికూడా ఈ తీర్మానంలో ప్రతిపాదించారు.

శాసనసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది.

72 మంది సభ్యులలో ఆంధ్రప్రదేశ్‌కు ఎగువసభ ఏర్పాటు చెయ్యాలి, ప్రస్తుత ఆంధ్ర శాసనసభ సభ్యుల [illegible]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు లోక్ సభకు శ్రీమతి సుశీలాబాయి మాళ్ లంకర్ అభ్యర్థిత్వాన్ని ఆమోదించింది. ఈమె కీ॥ శే॥ శ్రీ జి. వి. మావలంకర్ భార్య. అహమ్మదాబాద్ నియోజక వర్గంనుంచి శ్రీమతి మావలంకర్ పోటీ చేస్తారు.

కొత్త రాష్ట్రం

[illegible]

ఎన్నికల సమస్య

[illegible]

అణుశక్తి శాంతి యుత వినియోగం

పోర్డు సంస్థచే బహుమతి ఏర్పాటు

[illegible]

అయిదేళ్లలో అణుశక్తి ఉత్పత్తి

లోక్‌సభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: రెండో ప్రణాళిక ఆఖరయేలోగా మనదేశంలో అణుశక్తి వృద్ధి ఆరంభదశలో ఉంటుందనీ, విద్యుదుత్పత్తి అనుకున్నకంటె తురుగ్గా వృద్ధి అవుతోందనీ ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోక్‌సభలో బడ్జెట్ చర్చ సందర్భంలో చెప్పారు.

అణుశక్తికి అవసరమైన ఖనిజాలు మనదేశంలో సమృద్ధిగా లభిస్తాయి. అప్పుడే పరిశ్రమల కవసరమైన శక్తిని అణుశక్తిద్వారా లభింప చేసుకునే ఆశలు పొడచూపుతున్నాయని శ్రీ నందా అన్నారు. రెండో ప్రణాళికా కాలంలోనే ఒక స్వరూపం ఏర్పడగల కార్యక్రమాలకు అప్పుడే ప్రయత్నం జరుగుతుందన్నారు. అయితే కొంత కాలంవరకూ అణుశక్తిద్వారా లభించే విద్యుచ్ఛక్తికి, హైడెల్, థర్మల్ ప్రాజెక్టులవల్ల లభించే విద్యుచ్ఛక్తికంటె ధర ఎక్కువే ఉంచవలసి వస్తుందన్నారు.

దేశంలో విద్యుచ్ఛక్తిని 34 లక్షల కిలోవాట్లనుంచి 68 లక్షలకు పెంచడానికి పదిహేను ఇరవై ఏళ్లు పట్టవచ్చునని [illegible]

పశ్చిమ ఆసియాలో పాశ్చాత్య వ్యతిరేకత

అమెరికాకు 'బ్రిటిష్ ఆదుర్దా' నివేదిక సమర్పణ

లండన్, ఏప్రిల్ 4: పశ్చిమ ఆసియాలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిపై బ్రిటిష్ ప్రభుత్వం, అమెరికాకు ఒక రహస్య నివేదిక పంపిందని, ఆ నివేదికపై అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు అభిప్రాయానికి, బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ ఈడన్ నిరీక్షిస్తున్నారని, రాజ్యతంత్రజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

పశ్చిమ ఆసియా పరిస్థితి పాశ్చాత్య రాజ్యాలకు చాలా క్లిష్టంగా పరిణమించదని ఆంగ్లో-అమెరికన్ విధానం ఇందుమించు పూర్తిగా మారితే గాని ప్రయోజనం లేదని బ్రిటిష్ ప్రభుత్వం తమ నివేదికలో తెలియజేసిందట.

[illegible]

విదేశాలలో అమెరికన్ సైన్యాలు

[illegible]

పశ్చిమ ఆసియాలో అమెరికా రాజకీయం

కొత్తగా 10 కాన్సలేట్ కార్యాలయాల స్థాపన

[illegible]

తరుచు జరిపే ఈ సభల ప్రయోజనం సందేహమే

శ్రీ నెహ్రూ భావన: 'మంత్రికి తెలియకున్నా ఫరవాలేదు'!


[illegible]

ఆంధ్ర గవర్నమెంటు

[illegible]



Jai Hind Watch Co, (A.P.M.) P. B. 97, Amritsar.



పురపాలనలో లోపాలకు ఇంజనీర్ కారణం!

గుంటూరు సంఘ విమర్శ

గుంటూరు, ఏప్రిల్ 1: పన్నుల యాపాన ప్రజలవద్ద విపరీతంగా వసూలు చేస్తూ సౌకర్యాలే మీ ఏర్పాటుచేయక సభ్యులను అవహేళన పాలు చేస్తున్నారని నిన్న సాయంకాలం జరిగిన గుంటూరు పురపాలక సంఘ సమావేశంలో అనేకమంది సభ్యులు నిశితంగా విమర్శించారు. ఇటువంటి అవకతవక పరిస్థితులకు ఇంజనీరు ముఖ్యకారణని ఆరోపించారు.

హైకోర్టు తీర్పు ఫలితంగా అధ్యక్ష ఉపాధ్యక్షులిద్దరు పదవులను కోల్పోయినందున సమావేశానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యస్. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

బెంపర్లను ఆమోదించడం సమావేశం పరిశీలించవలసిన విషయాలలో ముఖ్యమైనది. ఈ అంశంపై జరిగిన చర్చ సందర్భంలో సభ్యులు పైన వివరించినట్లు ...

పశ్చిమాసియాలో యుద్ధ చర్యలు

పశ్చిమ రాజ్యాలపై రష్యా ఆరోపణ

న్యూయార్కు, ఏప్రిల్ 3: పశ్చిమాసియాలో సాయుధ చర్యకు పశ్చిమ రాజ్యాలు సన్నాహాలు చేస్తున్నవని నేడు భద్రతామండలిలో సోవియట్ ప్రతినిధి శ్రీ ఆర్కాడీసోబోలేవ్ ఆరోపించారు. అక్కడ యుద్ధాన్ని నివారించటమనే సాకుతో పశ్చిమ రాజ్యాలు ఈ పని చేస్తున్నవని ఆయన విమర్శించారు. ఇజ్రేల్-అరబ్ రాజ్యాల మధ్య యుద్ధం వచ్చిన 24 గంటల్లో బ్రిటన్ సైనికంగా తీవ్ర చర్య ప్రారం...

అమెరికా తీర్మానం

రష్యా సవరణలు

కాంగ్రెసు సంఘాలకు విజ్ఞప్తి

డలెస్ సూచన

చాగలమర్రికి విద్యుచ్ఛక్తి

ఆకాశవాణి

శుక్రవారం, ఏప్రిల్ 6

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం. 6-55 ప్రసార విశేషాలు. 7-0 తెలుగు వా. 7-15 మదరాసు బి వలె. 7-30 మదరాసు వలె. 8-0 ఆం. వా.

మ॥ 1-0 బి వలె. 1-30 ఎ వలె. 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2-0 బి వలె. 2-10 హిందీలో కార్యక్రమం.

సా॥ 5-30 శ్యామశాస్త్రి కృతులు: విలసవిద్యాంసులు 5-45 సంగీతశిక్షణ 6-0 స్థానిక ప్రకటనలు 6-10 ప్రాంతీయ వా. 7-0 తెలుగు వా. 7-15 రంగులరాట్నం 7-30 ద్వారం వరసింగరావు-వయొలిన్ మహాదేవు రాధాకృష్ణరాజు-మృదంగం. 9-0 ఆం. వా. 9-15 ఘటన చరిత్రాత్మక నాటిక. రచన: పి. రామచంద్రయ్య 9-30 మదరాసు వలె. 9-50 గాంధీచర్చ: గాంధీ మహాత్ముని జీవిత విశేషములను చిత్రించు ప్రసంగం. మల్లవరపు వెంకటకృష్ణరావు. గాంధీస్తవం-స్తుతిపద్యావళి 10-0 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరం ...

సింగపూర్ స్వాతంత్ర్యం

కార్యక్రమంపై సమాధానం

బ్రిటిష్ విదేశాంగ మంత్రితో శ్రీ పిళ్లనన్ గోష్టి

క్రీడారంగం

ప్రపంచ టేబుల్ టెన్నిస్

టోక్యో, ఏప్రిల్ 3: నిన్నటిమంచీ ఇక్కడ జరుగుతున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో ఇండియా ఈ వేళకూడా ఎందులోనూ గెలుపు సాధించలేదు. పోతే, స్వెత్లింగ్ కప్ పోటీలలోనూ, కార్బిల్లాన్ కప్ పోటీలలోనూ ఇంగ్లండ్, జపాన్, రుమేనియా, జెకోస్లవేకియాలు ఇంత వరకూ ఓటమి లేకుండా ఉన్నవి.

స్వెత్లింగ్ కప్ (పురుషుల టీం చాంపియన్‌షిప్)- వియత్నాం ఇండియాను ఓడించింది (5-1). హైవాన్ హోవా చందరానాని (21-7, 21-14), దూక్ చందరానాని (21-12, 15-21, 21-14), యుతిన్ వ్యాప్ వాన్ కొం హాంగ్ ని (14 21, 21-15, 21-14), వాన్ హోవా వ్యాస్‌ని (21-19, 21-11), దూక్ ఖాకర్నిని (23 21, 21-12), హాంకాంగ్ ఖాకర్నిని (21-17, 18-21, 21.19) ఓడించారు.

జర్మనీ ఫిలిప్పైన్స్‌ని (5-1), స్వీడన్ సింగపూర్‌ని (5-2), రుమేనియా హాంకాంగ్‌ని (5-2). జర్మనీ ఆస్ట్రేలియాని ...

మారుటేరు హైస్కూలు ఆటల పోటీలు

పార్లమెంటు సభ్యుల కబుర్లు

మితిమీరిందని సభాపతి భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: లోకసభా సభ్యులు సభలో ఒకరితో ఒకరు మాట్లాడుకోవటం మితిమీరు తున్నట్లు నేడు జరిగిన సంఘటన నిరూపించింది.

మామూలుగా సభ్యులు ఇట్లా మాట్లాడుకుంటున్నడు సభాపతి శ్రీ అనంతశయనం 'అంతా ఒక్కనిమిషంపాటు నిశ్శబ్దంగా ఉండండి' అంటుండేవారు. కాని ఈ వేళ ఆ విజ్ఞప్తి పనిచేయలేదు. దానిమీద ఆయన కోపంతో, "మాట్లాడే వార్లంతా కానివ్వండి. ఇట్లాఉంటే పనెట్లా సాగుతుంది?" అని చిరాకుపడ్డారు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 4:

బంగారు వెండి రేటు. మధ్యాహ్నం 1 గంటకు పనిని 1-5 ఎప్పర్ట్ బోను సేల్సుటాక్సుతో సహా రు. 66 12

స్టాండర్డు బంగారం తులం	రు. 105 ...
మూడు బంగారు	రు. 104 0...
సీమవెండి తులం100కి రెడి	రు. 182.0...
చిల్లర ధర	రు. 1-14-...

జేదకం

(581 పా॥ 1-3 ఎప్పుటోస్తా ... సేల్సుటాక్సుతో సహా

డిసెంబరు	రు. 151-151
జేదకనగనూను ఎప్పు పెల్లర్ బిల్లో 8% 500పా.) లెడిచిల్లరధర	811-0-0

వెంకోయానూను (87½ పానులు సేల్సుటాక్సు అదనం

అంబుమార్కు	రు. 26-4-...
ఎం. ఎస్. బ్రాండ్ మళ్ళా	26-12-...
రాజా	రు. 26-0-...

అనుదం

ఖిలపతిఖాను (500 పా.) రు. 270-0-0

(2 మాండ్)

బ్రిటిష్, రిఫైన్డ్ షుగర్ 55-12-9

న్యూయార్కు దూది

బొంబాయి మార్కెట్

3 మాసాల సీజన్ టిక్కెట్లు జారీచేయుట

దక్షిణ రైల్వే

కాశ్మీరు సందర్శించండి

తగ్గింపురేట్ల తిరుగు ప్రయాణపు టిక్కెట్లు

రైలు మరియు రోడ్డు, రైలు మరియు విమాన ప్రయాణములకు అందుబాటు లభించును.

I, II, III. తరగతి ప్రయాణీకులకు పఠాన్‌కోటమీదుగా శ్రీనగర్‌కు క్రింది స్టేషనులనుండి తిరుగు ప్రయాణపు టిక్కెట్లు జారీచేయబడును.

మద్రాసు సెంట్రల్, నెల్లూరు, తెనాలి, గుంటూరు, నరసరావుపేట, ఏలూరు, రాజమండ్రి, కాకినాడటౌన్, మచిలీపట్నం, బెంగుళూరుసిటీ, బెంగుళూరు కంటోన్‌మెంటు, మైసూరు, దేవనగిరి, కొల్హాపూరు, సాంగ్లి, హుబ్లి, బెల్గాం, బళ్లారి, గుంతకల్లు, కడప, చిత్తూరు, అనంతపూరు, ఎర్నాకుళం దక్షిణం, కొచ్చిన్ హార్బరు టర్మినస్, మంగళూరు, కోయంబత్తూరు, సేలం జంక్షన్, తిరుచినాపల్లి జంక్షన్, మధుర, తంజావూరు, చిదంబరం, తిరువేంద్రం సెంట్రల్, టూటికోరన్, తిరునల్వేలి జంక్షన్.

(I) రైలు - రోడ్డు ప్రయాణము:-

ఛార్జీలు: I, II తరగతులకు 1½ సింగిల్ ప్రయాణపు ఛార్జీలున్నూ, III వ తరగతికి 1½ సింగిల్ ప్రయాణపు ఛార్జీలున్నూ, యిరువైపుల రోడ్డు ప్రయాణానికగు ప్రత్యేకంగా టిక్కెట్టు 1 టికి రు. 27/- న్ను ఛార్జీల క్రిందను వసూలు చేయబడును.

(II) రైలు - విమాన ప్రయాణములకు:-

...

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3.

మద్రాసు. 29-3-56.

సహకార పద్ధతిలో వ్యవసాయం

రైతులకు ప్రధాని ప్రబోధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: సహకారపద్ధతిలో సాగుబడిని భారతీయ రైతులు ప్రోత్సహించాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ సూచించారు. సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పితే, ప్రజల్లో ఎవ్వరికీ ఇబ్బంది కలక్కుండా రైతుల్లో ప్రతి ఒక్కరూ లాభం పొందవచ్చునని ఆయన హెచ్చరిక చేశారు.

"సరిగా నడిపిస్తే సహకార వ్యవసాయసంఘాలు అపార శక్తిసంపదలు కలివిగా తయారుకాగలవు. అవి ఒక కొత్త శకాన్ని ప్రారంభించగలవు." అని శ్రీ నెహ్రూ నేడిక్కడ భారత కర్షకమండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

కర్షకవేదిక ఆధ్వర్యాన ఇక్కడ ఇప్పుడు జరుగుతున్న జాతీయ కర్షక మహాసభ సందర్భంలో కర్షకమండలి సమావేశం జరిగింది.

"సహకార వ్యవసాయ సంఘాలు రైతులు పండించినదానిని అమ్మిపెట్టటమే కాక, గ్రామీణ అవసరాలనేకం తీర్చగలవు. వాటిని ఉచితమయిన విధంగా పరీక్షించి చూడాలి.

చైనాలో....

చైనాలో, రైతుసమస్యలను పరిష్కరించేందుకు ఈ సహకార వ్యవసాయసంఘాలు ఏర్పాటయినవి. యాభయి, అరవైమంది చొప్పున కలిసి మొదట వీటిని ఏర్పాటు చేశారు. ...

దక్షిణ ప్రదేశ్‌కు అంగీకరించండి

శ్రీ హనుమంతయ్య వినతి

బెంగుళూరు, ఏప్రిల్ 2: ఆంధ్ర, తమిళ, కేరళ, కర్ణాటక ప్రాంతాలతో దక్షిణప్రదేశ్ ఏర్పాటుకు ఆమోదం తెలుపవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య నేడు రాష్ట్రశాసనసభను ఎగువసభలో ప్రవేశపెడుతూ కోరారు.

ఎగువ సభ రేపు సవరణలను చర్చిస్తుంది. కాంగ్రెసుపక్షం సవరణ లేవీ ప్రతిపాదించలేదు. కాని ముఖ్యమంత్రి చాలా సవరణలను ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది. ప్రతిపక్ష సభ్యులు 21 సవరణలను ప్రతిపాదించారు. మండల సంఘం ఏర్పాటు, అధికారాలు వీటికి సంబంధించిన అంశాలను తొలగించమని ఒక సవరణ కోరుతుంది. ...

బలవంతంలేదు

పంజాబ్ పథకం

శ్రీ పంత్ వివరణ


భూమి సమస్యలు

రాజమండ్రి ప్రాంత సహకారసమస్యలు

శ్రీసుబ్రహ్మణ్యంనాయుడు విచారణ

రైతులకు ఎరువుల సరఫరా

జర్మనీలో విప్లవకారులపై తీవ్రచర్యలు



గుంటూరులో శ్రీ ఏకాదండయ్యపంతులు మందిరంలో జరిగిన జిల్లా కిసాన్ సమ్మేళన్ కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి ఉపన్యసించారు.



గుంటూరు హిందూ కళాశాల మార్చి 30 న జరిగిన విందులో వ్యవసాయ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి, శ్రీ నేతి వెంకటాచలపతి, శ్రీ నరహరి, శ్రీ వికా అంజనేయులు మొదలైనవారు.



గుంటూరు గాంధీపార్కులో శ్రీ కందుల ఓబులరెడ్డికి మార్చి 30 న సన్మానం చేశారు. అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తున్నారు.

బుడమేరు ఉప్పుటేరు కొల్లేరు రైతు మహాసభ

శ్రీ కాశేశ్వరరావు అధ్యక్షతన బెజవాడలో ఏప్రిల్ 7 న

బెజవాడ, ఏప్రిల్ 4: "బుడమేరు కొల్లేరు ఉప్పుటేరు వరదనివారణ కృషి ఏనాడో జరగవలసినది. ఆంధ్ర ప్రభుత్వం, కేంద్ర సహాయంతో ఒక సమగ్రపథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించి, చివరకు నిర్లక్ష్యం గా, సమగ్రపథకంలోని 'బుడమేరు రిజర్వాయరు' నిర్మాణాన్ని వాయిదా వేసిన సంగతి అందరూ ఎరిగినదే. కాబట్టి ఆందోళన తిరిగి ప్రారంభం కావలసి వచ్చినది" అని ముంపు నివారణ సంఘం ఏప్రిల్ 7 న బెజవాడ రామమోహన గ్రంథాలయంలో శ్రీ కాశేశ్వరరావు అధ్యక్షతన జరగనున్న రైతు మహాసభ ...

కొనుగోలుపన్నుబిల్లు

ప్రతిపాదనకు శాసన సభ ఆమోదం

కర్నూలు, ఏప్రిల్ 2: రాష్ట్రశాసనసభ యీసాయంకాలం వడ్లు, బియ్యం కొబ్బరి, కొబ్బరికాయ, ముడిజనుము పసుపు మొదలైన వాటి కొనుగోలుపై ఒకచోట పన్ను విధించ సంకల్పిస్తూ, ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లును స్థూలంగా ఆమోదించింది.

పంచదార మొదటి అమ్మకంపై ...

త్వరగా సగిలేరు నిర్మాణం సాగింపు

'పింఛా' ప్రాజెక్టు పథక సంస్కరణ

కడప, ఏప్రిల్ 2: ... అయిందనీ, కాబట్టి దీని నిర్మాణంలో కొంత ఆలస్యం జరగవచ్చునీ శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

ఆర్థిక విచారణాసంఘ సభ్యులు

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ఆర్థిక విచారణ సంఘాన్ని నియమించినట్లు ఇవాళ అధికార ప్రకటన వెలువడింది.

దీనికి అధ్యక్షులు పూర్వ వింధ్యప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. సంతానం.

సభ్యులు: సర్దార్ ఉజ్జల్ సింగ్ (పూర్వం పంజాబ్ ఆర్థికమంత్రి) శ్రీ యల్. యస్. మిశ్రా (పదవి విరమించిన హైదరాబాద్ ప్రధాన న్యాయమూర్తి), శ్రీ యం. వి. రంగాచారి (వీరు కొన్నాళ్లు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్నారు), డా॥ బి. యన్. గంగూలీ (ఢిల్లీ ఆర్థిక విద్యాలయ ధ్యాపకులు).

నూతన భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చాక ఇది రెండో ఆర్థిక విచారణ సంఘం మొదటి సంఘానికి శ్రీ కె. సి. నియోగి అధ్యక్షులుగా పనిచేశారు.

మరణ సుంకాలపై బ్రిటన్‌తో ఒప్పందం

రెండుచోట్లా విధించకుండా ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: బ్రిటన్, భారతదేశాలు రెండింటిలోనూ ఆస్తులు ...

జాతీయ పరిశ్రమల అభివృద్ధి

పనిచేసేపద్ధతి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: భారతదేశంలో పరిశ్రమలనభివృద్ధి చేయడానికి తోడ్పడే నిమిత్తం 1954 అక్టోబరులో భారత ప్రభుత్వం జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థను నెలకొల్పింది. ఆ సంస్థ అధికారం పొందిన ఒక కోటి రూపాయల మూలధనంతో ప్రయివేటు లిమిటెడు కంపెనీగా రిజిస్టరు అయింది. అందులో రూ 10 లక్షలు భారతప్రభుత్వం చెల్లించినది. డైరెక్టర్ల బోర్డులోని సభ్యులను అందరినీ ప్రభుత్వమే నియమించింది. వారిలో అధికారులు, అనధికారులు ఉన్నారు. ఈ వివరాలను కేంద్ర వాణిజ్య పారిశ్రామికశాఖ ప్రకటిస్తున్నది.

ప్రకటనలో ఇలా వుంది: "ఇది వ్యాపారస్థులు, ప్రభుత్వం, ప్రజలు నిర్వహించే పరిశ్రమలను సమగ్రంగా అభివృద్ధిచేయడానికి నెలకొల్పారు. కొత్తపరిశ్రమలను నెలకొల్పడానికి, ఉత్పత్తులను కొత్తపద్ధతులలో సాగించడానికి ఈసంస్థ పథకాలను తయారు చేస్తుంది. తర్వాత ప్రభుత్వం వాటిని ఆమోదించాలి. పారిశ్రామిక పథకాలను ఆసంస్థ స్వయంగా పరిశీలిస్తుంది. ఆ సందర్భంలో అవసరమైన పారిశ్రామిక పరికరాలను, నిపుణులను వినియోగించుకుంటుంది. పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అయ్యే ఖర్చునుమాత్రం ఆసంస్థ భరిస్తుంది. అందుకోసం అవసరమైన సాంకేతిక సిబ్బందీని, పాలకసిబ్బందిని ఈసంస్థ సమకూర్చుకుంటుంది."

"జనపనార పరిశ్రమ, వస్త్రపరిశ్రమల ఆధునికపద్ధతులను ప్రవేశపెట్టడానికి ..."

జనపనార ఋణాల సలహా సంఘ కార్యదర్శి, ఎగుమతి దిగుమతుల ప్రధాన కంట్రోలరు కార్యాలయం, నెం. 4. ఎస్ప్లనేడ్ వీధి, కలకత్తాకు పంపాలి. వస్త్రాల ఫాక్టరీలనుంచి పంపే దరఖాస్తులు శ్రీ యస్. మజుందార్, కార్యదర్శి, వస్త్రాల ఋణ సలహాసంఘం, టెక్స్‌టైల్ కమిషనరు కార్యాలయం రిచెట్ రోడ్డు బల్లార్డ్ ఎస్టేటు, బొంబాయికి పంపాలి. ఇతర అన్ని విషయాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు కార్యదర్శి, జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, న్యూఢిల్లీకి వ్రాయాలి.

... సందర్భంలో ధన సహాయంకోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించడానికి కలకత్తాలో జనపనార వ్యవహారాల సంఘం, బొంబాయిలో వస్త్ర వ్యవహారాల సంఘం నెలకొల్పారు.

జనపనార ఫాక్టరీలనుంచి పంపే దరఖాస్తులు, శ్రీ యం. ఆర్. కొజిమి, ...

ఆస్ట్రేలియా తీరంలో బ్రిటిష్ అణుపరీక్షలు

కాన్‌బెరా, ఏప్రిల్ 3: వచ్చే నెల ఆస్ట్రేలియాతీరంలో మాంటిబెల్లో ద్వీపాల్లో బ్రిటన్ జరిపే అణ్వస్త్ర పరీక్షల్లో, ఆ అస్త్రాలు ఒక పెద్ద గోపురంమీదనుంచి పేల్చటం జరుగుతుంది. ఈ పరీక్షలు మేనెలలో ఎప్పుడయినా జరగవచ్చునని, ఈ పేలుడులో అణుధూళి 1952 కన్నా తక్కువ ఉంటుందని ఆస్ట్రేలియా సప్లయిమంత్రి శ్రీ హోవర్డ్ బీల్ వెల్లడించారు.

ఆంధ్ర హెచ్. ఆర్. & సి. ఇ. (పాలక) శాఖ కమీషనర్ ఆఫీసు, గుంటూరు.

నోటీసు దరఖాస్తు నెం. 19/56-1Jdl తేదీ 21-8-56.

మద్రాసు హెచ్. ఆర్. & సి. ఇ. ఆక్టు 1951 యొక్క సెక్షన్ 29 (1) వరకు క్రింద నోటీసు.

దేవాలయ ఆవరణలో ఉన్న 117½ చ. గజముల విస్తీర్ణంగల దేవాలయ మెట్టభూమిని, శ్రీ జి. పెదరామమూర్తి ... ఎం-60 సెంట్లభూమికి ... తూర్పు గోదావరిజిల్లా ... గ్రామంలోని శ్రీ గోలింగేశ్వరస్వామి దేవాలయ మేనేజింగ్ ధర్మకర్త దరఖాస్తుచేసిఉన్నందున, ఇందుకు సంబంధించిన వ్యక్తులు, పై ప్రతిపాదన విషయంలో ఆక్షేపణలు, సూచనలు పంపదలిస్తే వ్రాతలో ఆంధ్ర కమీషనర్ ఆఫీసు, గుంటూరు,కు 23-4-56 తేదీకి, లేక ఆ తేదీ లోగా చేరేటట్లు పంపవలెను.

పై విషయంలో కమీషనర్, హెచ్. ఆర్. & సి. ఇ. గుంటూరు, ఆఫీసులో 24-4-56 మ. 2 గంటలకు విచారణ జరుగుతుంది.

ఆస్తుల షెడ్యూల్

	మార్పిడి దేవాలయ భూమి	శ్రీ జి. పెదరామమూర్తి భూమి
(ఏ) చేయదలచిన వ్యవహార స్వభావము.		
(బి) చేయదలచిన వ్యవహారానికి సంబంధించిన ఆస్తుల షెడ్యూల్ వరైన వివరణ-ఎస్. నెం. విస్తీర్ణం, సరిహద్దులు.	దేవాలయ ఆవరణలోని భూమి: పొడవు: 41 అ. వెడల్పు: 18 అ. ... 117½ చ. గజాలు.	పట్టా నెం. 20, ఎస్. నెం. ... ఎ. 1-82 ... 0-60 సెంట్లు.
(సి) చేయదలచిన వ్యవహారానికి సంబంధించిన ఆస్తుల మీద వచ్చు మొత్తం ...	లేదు 6-7-0 1-13-0 8-4-0	లేదు.
(డి) మార్పిడికి చేయదలచిన ఆస్తి ...	లేదు	లేదు.
(ఇ) మార్పిడికి ... భూమి ...	లేదు 7 లేక 8 బస్తాల ధాన్యం	

కమీషనర్.

గంటల పంచాంగం

శ్రీ మన్మథ నామ సంవత్సర చైత్ర బహుళ ... 1956 సంవత్సరం ఏప్రిల్ 5 గురువారం

ఆంధ్రపత్రిక

మంత్రివర్గ బాధ్యత

"బుడమేరు వరద మళ్లింపు పథకాన్ని, బుడమేరు రిజర్వాయరు పథకాన్ని, ఆమోదం నిమిత్తం ఢిల్లీకి పంపించాం. ..."

ఆంధ్ర సరిహద్దుల పై ఎక్కువ శ్రద్ధ అవసరం

శాసనసభ్యుల విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 4: ...

సరిహద్దులలోని తెలుగు ప్రాంతాలు

బళ్లారి - కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

చాలా ప్రాంతాలు రావాలి

ఔదార్యం ఉదాసీనత పనికిరావు

ఫ్రాన్సు ప్రధాన మంత్రి హెచ్చరిక

అల్జీరియాలో ఫ్రెంచి హింసలు

ఇరాక్ అధిక్షేపణ

ఆజాద్ కాశ్మీర్‌లో శ్రీ మీర్జా పర్యటన

సేనాధిపతితో

కరాచీ, ఏప్రిల్ 3: ...

సంపాదకునకు లేఖలు

ఉప్పులపాడు నిటి బస్సు సర్వీసు

మెట్టప్రాంతంలో అప్పుల వసూళ్లు

భీమవరం స్టేషనులో కనీస సౌకర్యాలు

హైకోర్టుకు వేరే శాఖ అవసరం

రాయలసీమ కంటకూ ఇబ్బంది

వెనుకబడిన జాతుల విచారణ ప్రశ్నావళి

నెలల తరబడి గ్రాంట్లు నిలుపుదల

వయోజన విద్యా కేంద్రముల మూసివేత

బళ్లారి కోసం పట్టు బట్టాలి

శాసన సభ్యుల అభ్యర్థన

కర్నూలు, ఏప్రిల్ 3: హైకోర్టు స్థావరం హైదరాబాద్‌లోనే వుండాలనీ, సరిహద్దుల విషయమై ముఖ్యంగా బళ్లారిగురించి ఉభయప్రాంతాల నాయకులు గట్టి పట్టుదల వహించి నూతన రాష్ట్రంలో చేరేటట్లు చూడాలనీ ఆంధ్ర శాసనసభ్యులు కోరారు.

యివ్వాళ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కాగానే రాష్ట్ర పునర్నిర్మాణ బిల్లుపై చర్చ కొనసాగింది. సభాపతి శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు చర్చ ప్రారంభిస్తూ నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని పేరుంచే టాగుంటుందని ఆంధ్రప్రదేశ్‌లో 1961 లో ఎన్నికలు జరగాలని చెప్పారు. ఇంకా యిలా అన్నారు "తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒకే రాష్ట్రం యేర్పడుతున్నందుకు చాలా సంతోషం. నూతనరాష్ట్రానికి ఎగువ సభకూడా వుంటే మంచిది. ప్రాంతీయ సంఘాలు ఎన్ని వుంటాయో తెలియదు. వరకులు ఖచ్చితంగా వుండాలి. ఈ సంఘం ఒకచోట మంత్రివర్గ హోదా...

నెహ్రూ ప్రకటనపై కాశ్మీర్ హర్షోత్సాహాలు

(1 వ పేజీ 8 కాలం తరువాయి)

రు 87 లక్షలు మిగవా అనుకున్న ఖర్చంతా (రు 12 కోట్లు 74 లక్షలు) అయిందన్నారు ఉత్పత్తి అనుకున్నంతా పెరిగిందన్నారు. కొన్ని అధికంగా ఉత్పత్తియినా యున్నారు ఆహారం, విద్యుచ్ఛక్తి, సేద్యం, విద్యవైద్యం ఇవన్ని కార్యక్రమాలు ఫలించాయన్నారు.

మౌలానా అన్వర్ మసూద్, అబ్దుల్ గనితరక్, లిదితగులు చర్చలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ప్రకటన పట్ల హర్షం ప్రకటించారు.

జాతీయ సమావేశ కార్యదర్శి శ్రీ బక్షీ అబ్దుల్ రషీద్ ఒక పత్రికా ప్రకటనలో శ్రీ నెహ్రూ స్పష్టీకరణకు సంతోషం వెలిబుచ్చారు.

పాకిస్తాన్ పరిపాలకులు ఏమీ చెయ్యలేక గోమంతో చేసిన ప్రసంగాలకు శ్రీ నెహ్రూ తగినజవాబు చెప్పారన్నారు.

జాతీయ సమావేశ సంఘాలు, ప్రజా సంస్థలు శ్రీ నెహ్రూకు వారి ప్రకటనకు హర్షం ప్రకటిస్తూ తంతివార్తలు పంపారు, కాశ్మీరు కేంద్ర కార్మిక సంఘంకూడా ఒక తంతి పంపింది.

పోటీ బహుమతుల నిషేధం

భారతికళంలో చనిన శాసనం వంటిది, పోటీబహుమతులు నెలకు వెయ్యి రూపాయలకంటె మించరాదనే నిషేధించే శాసనాన్ని కాశ్మీరు శాసనసభ ఆమోదించింది

మహారాష్ట్రులకు అనేకాభిప్రాయాలు

ఎగువసభ చర్చలో శ్రీ మురార్జీ వాదం

బొంబాయి, ఏప్రిల్ 3. బొంబాయి నగరన్ని మహారాష్ట్రలోనే చేర్చాలనే విషయంపై మహారాష్ట్రులలోనే ఏకాభిప్రాయం లేదని ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయి రాష్ట్రాలబిల్లుపై ఎగువసభ చర్చలో అన్నారు. ద్విభాషా రాష్ట్రం స్థాపనకు శాసన సభలోని మహారాష్ట్ర సభ్యులు కొందరు సుముఖంగా ఉన్నటు తమతో చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు అయితే బహిరంగంగా మాట్లాడేటప్పుడు వాదం మార్చేస్తున్నారన్నారు వారిని వారి అభిప్రాయాలను ఇతరులు ప్రకటించనివ్వడంలేదని శ్రీ మురార్జీ ఆరోపించారు.

బొంబాయినగరం ఏ ఏక భాషా రాష్ట్రంలోనూ చేరకూడదని ధార్ సంఘం, నెహ్రూ పటేల్ - పట్టాభి ఉపసంఘం కూడా అభిప్రాయపడిన విషయం శ్రీ మురార్జీ గుర్తుకు తెచ్చారు.

జనాభాలనుబట్టి ఆస్తుల పంపకాలు

బొంబాయి శాసనసభలో చర్చలో ఉప సభాపతి శ్రీ యస్. ఆర్. కంఠీ ప్రసంగిస్తూ రాష్ట్రాల విభజనలో ఆస్తు...

ప్రాంతీయసంఘాలూ రాష్ట్రమండలులూ శాసనసభలకు అంతరాయం కాదు

కొత్తరాష్ట్రమా పాతరాష్ట్రమేనా

వివిధరకాల అభిప్రాయాలు

కర్నూలు, ఏప్రిల్ 4: ఆంధ్ర తెలంగాణాలు కలసి యేర్పడే రాష్ట్రం కొత్త రాష్ట్రంగా పరిగణించాలని, నిన్న ఉభయ ప్రాంతాల నాయకులు కలసి చేసిన నిర్ణయంపై రకరకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నవి

తెలంగాణా ప్రాంతం వచ్చి, ఆంధ్రతో చేరుతున్నది గనుక, యిది పాత రాష్ట్రమేనని, అందువల్ల, సభాపతి ఉపసభాపతి ఎన్నిక జరుగవవసరం లేదని, ఒకవర్గంవా రంటున్నారు...

శ్రీ వల్లూరి బసవరాజు వాదం

వివిధరాష్ట్రాలలో రాష్ట్రాలబిల్లుపై చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 3: ప్రాంతీయ సంఘాలుకాని, రాష్ట్రమండలాలుకాని శాసనసభల 'కార్యనిర్వహణకు అంతరాయం కలుగచెయ్యరాదని హైదరాబాద్ శాసన సభలో రాష్ట్రాల బిల్లుపై చర్చ సందర్భంలో పూర్వ కార్మిక మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు అన్నారు.

ఆంధ్రలో ఎన్నికల్ని 1962 వరకూ వాయిదావేసేకంటె, 1957 లోనే అక్కడకూడా ఎన్నికలు జరపడం మంచిదనీ, అది కానిపక్షంలో, తెలంగాణాలో ఎన్నికలను మూడేళ్లు వాయిదావేసి ప్రస్తుత సభ్యులనే నూతన రాష్ట్ర శాసనసభలో సభ్యులుగా ఉంచాలనీ, శ్రీ రాజు సూచించారు.

అటు రాష్ట్రమండలాలకూ, ఇటు ప్రాంతీయ సంఘాలకూ మధ్య రాష్ట్ర శాసనసభలు ఇరుక్కు పోతాయని...

ఈ తీర్మానం ప్రతిపాదించడంలో దురుద్దేశం ఏమీ లేదని ముఖ్యమంత్రి...

ప్రాంతీయ సంఘాల నిర్ణయాలు నిర్బంధమా?

రాజభవనం వార్తలు

కోలారు, బళ్లారి ఆంధ్రలో చేర్చాలి

మైసూరు శాసనసభలో సవరణ ఓటమి

హైదరాబాదు నాయకుల తిరుగు ప్రయాణం

ఓటింగ్ స్వేచ్ఛ ఉండాలి

శ్రీ గాడ్గిల్ వాదం

నారుపసవుల అపహరణ

పాక్ ప్రభుత్వంపై ఆరోపణ

మధ్యప్రదేశ్ విధాన సభ ఏకగ్రీవ ఆమోదం

హిమాచల ప్రదేశ్ విధాన సభలో చర్చ

రాజస్థాన్‌లో రాజధాని సమస్య

రైతులనుంచి అప్పుల వసూళ్లు

శాసనసభలో తీర్మానం నిరాకరణ

సవరణ

మడకశిర హొసూరు చేర్చాలని సవరణ

రాష్ట్రేతర్మానం తంతు

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, ఏప్రిల్ 2. మొన్న ఉదయం ఇక్కడ కృష్ణానది నీటిమట్టం ఆనకట్టకు 2-8 అడుగులు పైగా ఉన్నది.

భారత - పోలెండ్ వాణిజ్య ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3. పోలెండ్, భారతదేశాల మధ్య ఒక వాణిజ్య ఒప్పందంమీద నేడిక్కడ సంతకాలు జరిగినవి. ఇది ఈ సం॥ ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1959 డిసెంబర్ వరకూ అమల్లో ఉంటుంది. ఒప్పందం వర్తించే సరకుల జాబితాలు మాత్రం ప్రతి ఏడాదీ సవరించబడుతవి.

ఈ ఒప్పందం ఉభయదేశాల మధ్య సాంకేతిక, వైజ్ఞానిక సహకారానికి తోడ్పడం చేస్తున్నది సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకూ, యంత్రసామగ్రిని సరఫరా చేసేందుకూ, ఏర్పాట్లు జరిగినవి. లావాదేవీల పరిష్కారం రూపాయలలోనే జరుగుతుంది సరుకుల రవాణా సాధ్యమయినంతవరకూ భారత, పోలిష్ నౌకలలోనే జరుగుతుంది.

ఇనప ఖనిజం, మాంగనీస్ ఖనిజం, అభ్రకం, లక్క, త్రిఫలాలు, నాటి సారాలు, తేయాకు, కాఫీ, పొగాకు, సుగంధద్రవ్యాలు, తోళ్లు, నూలుగుడ్డలు, దూది, ఉన్ని, జనపనార వస్తువులు, కుటీరపరిశ్రమల ఉత్పత్తులను భారతదేశం పోలెండుకు ఎగుమతి చేస్తుంది. భవననిర్మాణ యంత్రాలు, శీతయంత్రాలు, డ్రిల్లింగ్, వెల్డింగ్ యంత్రాలు, విద్యుచ్ఛక్తి, సైలుపెట్టెల ఫ్యాక్టరీలు, పంచదార ఫ్యాక్టరీలు, డీసెల్ ఇంజన్లు, ఉక్కు సామాన్లు...

'భారత-సోవియట్' నౌకాయాన ఒప్పందం

...లైన్స్—ఇందులో పాల్గొనగలవనీ తెలుస్తున్నది.

వియత్నాం ఏకీకరణ

శ్రీ హోచిమిన్ విజ్ఞప్తి

హాంకాంగ్, ఏప్రిల్ 3: వియత్నాం ఏకీకరణకు శాంతియుతంగా పోరాటం సాగించవలసిందని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు డా॥ హోచిమిన్ నేడు తన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ఉపప్రధాని శ్రీ అనస్తాస్ మికోయానుకు స్వాగత మిచ్చేందుకు నేడు హానోయ్‌లో జరిగిన సమ్మేళనలో మాట్లాడుతూ డా॥ హోచిమిన్ ఈ హెచ్చరిక చేశారని హానోయ్ రేడియో వెల్లడించింది.

జెనీవా ఒప్పందంప్రకారం వియత్నాం ఏకీకరణకు స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని ఆయన ఉద్ఘాటించారు.

కాంబోడియా కొత్తప్రధాని

నాంపెన్, ఏప్రిల్ 2: కాంబోడియా రాజు శ్రీ నరోదమ్ సురమరిత్, ఉపప్రధాని శ్రీ ఖిమ్‌టిట్‌ను నూతన ప్రభుత్వ ప్రధానమంత్రిగా నియమించారు.

శాసన సభ విశ్వాసం

ఫ్నాంపెన్, ఏప్రిల్ 3. కాంబోడియా పార్లమెంటులో నేడు ప్రధాని ఖింతిత్ పై విశ్వాసాన్ని ప్రకటించింది. (49 8-12).

ఖింతిత్ నరోదం స్థానంలో ప్రధానిగా వచ్చారు. వాషింగ్టన్‌లో రాయబారిగా ఉన్న నాంగ్ కిమ్నీ విదేశాంగ మంత్రిగా ఉన్నారు.

నేతాజీ మరణ విచారణ

...యస్. యన్. మైత్రా సభ్యులు. శ్రీ షా నవాజ్ ఖాన్ యీ సంఘానికి అధ్యక్షులుగా ఉంటారు.

1500 మంది నాగా తిరుగుబాటుదార్లు

500 తుపాకులుకూడా ఉన్నవని ప్రధాని ప్రకటన


న్యూఢిల్లీ, ఏప్రిలు 3: అస్సాం రాష్ట్రంలోని నాగా ప్రాంతంలో, దౌర్జన్యాలుజరుపుతున్న నాగాలసంఖ్య 1500 దాకా ఉండవచ్చునని వారి వద్ద 500 తుపాకులు, 6 తేలిక రకం మర తుపాకులు ఉన్నవని ప్రభుత్వం అంచనా వేసినట్లు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ లోక్ సభలో వెల్లడించారు.

తిరుగుబాటుచేస్తున్న నాగాలందర్నీ తుడిచి వదలి వేయరాదా అన్న ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేదు. నాగాలకు ఆయుధాలు బయట దేశాలనుంచి వచ్చాయని అనుకొనడానికి కారణం కన్పించడం లేదు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఈ ఆయుధాలు వాళ్ళ చేజిక్కినవి." అని నెహ్రూ అన్నారు.

నాగాలు, దౌర్జన్యచర్యలు విరమించుకుంటేగాని, నాగా నాయకుల మండలితో ప్రభుత్వం సంప్రతించదు అని ప్రధానమంత్రి చెప్పారు.

ప్రతీకారం తీర్చుకోవాలి అని పగబట్టి నాగాలపై చర్య తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టంచేశారు: నాగాలు చాలా దారుణమైన హత్యలు చేస్తున్నారు. ముఖ్యంగా తమతో చేరనందుకు, తమ అప్రుడైన మిత్రుల్తో వాళ్ళు చంపివేశారు. అలాంటి నేరాలు చేసినవారి విషయంలో ప్రభుత్వం ఏమిచేస్తుంది అని ...


[illegible]




ఢిల్లీలో అనుబంధ వైమానిక దళానికి ఏప్రిల్ 1 న రక్షణమంత్రి డా॥ కట్జూ ప్రారంభోత్సవం చేశారు. శిక్షణ విమానం దాని ముందు వైమానికదళోద్యోగులు, మంత్రి వెనుక ఎయిర్ మార్షల్ ముఖర్జీ, గ్రూప్ కాప్టెన్ ఎ. లోఢీ, స్క్వాడ్రన్ లీడర్ బి. కె. స్టెడ్‌ఫర్డ్ ఉన్నారు.



భారత యుగోస్లావియాలమధ్య 1959 వరకూ అమలులో ఉండే పారిశ్రామిక - సాంకేతిక సహాయాలకు సంబంధించిన ఒడంబడికపై మార్చి 31 న సంతకాలు చేశారు. భారత వాణిజ్య పరిశ్రమలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్, యుగోస్లావ్ ఆర్థిక ప్రతినిధి బృంద నాయకుడు శ్రీ పేరిన్ నెటినిచ్ సంతకాలు చేస్తున్నారు.



వింధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ ముసలికంటి తిరుమలరావు-చిత్రకూట్ ప్రాంతంలో పిల్లికోటిఅనే ఊళ్లో ప్రసంగిస్తున్న దృశ్యం



భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (ఆంధ్రశాఖ) ప్రతినిధులు కార్మిక పరిస్థితులపై చర్చించడానికి ఆంధ్ర ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్లారు. శ్రీ కర్రిఅప్పారావు (కార్యదర్శి, రాష్ట్ర పురపాలక పారిశుధ్య పనివారల సంఘం), శ్రీ యం. చినస్వామి (కార్యదర్శి, రాజమండ్రి సిటీ సరఫరా కార్మిక సంఘం), శ్రీ వి. వి. సుబ్బారావు (ట్రేడ్ యూనియన్ ఆంధ్రశాఖ కార్యదర్శి), శ్రీ వి. జె. యం. ఎ. నరసింగరావు, శ్రీ ఆర్. యస్. అప్పలస్వామి (ఆంధ్ర శాఖ ఉపాధ్యక్షుడు), శ్రీ అబ్దుల్ ఖాదర్ (రాష్ట్ర పురపాలక పారిశుధ్య పనివారల సంఘ అధ్యక్షుడు).

గోవాను పాకిస్తాన్ కోరడంలేదు

పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి వివరణ

[illegible]

...డుతూ, గోవాపై తమకు హక్కున్నదని అడిగే ఉద్దేశ్యం పాకిస్తానుకు లేదు. ఇప్పుడేగాదు ఇదివరకెన్నడూ కూడా అలాంటి ఉద్దేశ్యం పాకిస్తానుకు లేదు" అని స్పష్టంచేశారు.

[illegible]

...ఉన్నట్లు, దానిబట్టి గోవాపై పాకిస్తాన్ తమకు హక్కున్నట్లు చెప్పుకుంటున్నట్లు కన్పిస్తున్నదని అన్నారు.

దీనిపై వ్యాఖ్యానిస్తూ శ్రీ బేగ్ "...

[illegible]

వ్యవసాయంలో నూటికి 70 మంది అనవసరం

పరిశ్రమల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ముఖ్యమంత్రి ప్రసంగం

గుడివాడ, ఏప్రిల్ 2: నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించాలంటే నిరుద్యోగులకు ద్వితీయ ప్రణాళికా కాలంలో పరిశ్రమలలో స్థానం కల్పించాలి. ఆంధ్రలో నూటికి 70 మంది వ్యవసాయంమీదనే ఆధారపడటం మునిమి. శక్తి వృథాచేయడమే. 40 మంది చాలు. తతిమా వారికి యితర రంగాలలో జీవనోపాధిమార్గాలు చూపాలి" అని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఉదయం న్యాయవాద సంఘ సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ గొట్టిముక్కల వెంకట అప్పారావు సన్మానపత్రం చదువుతూ హైకోర్టును ఇక్కడ శాశ్వతంగా వుండాల్సిన ఆవశ్యకత తెలిపారు. శ్రీ కగళ్ల నరసింహం ప్రసంగిస్తూ ఈఅంశాన్ని బలపరిచారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇలా చెప్పారు: "ఈ ఉదయంనుంచి నన్ను ...

[illegible]

...పత్రాలు సమర్పించారు.

శ్రీ కమ్మిలి అప్పారావు ముఖ్యమంత్రికి వివిధ జనవర్గ ప్రజల తరఫున స్వాగతం చెప్పుతూ బీద తాలూకా, వెనుకబడిన తాలూకా అయిన కైకలూరు తాలూకా పర్యటనను ముఖ్యమంత్రి ...

[illegible]

టన్నక్కయ సరిగా అవుతుంది

[illegible]

...అక్కడ నేరున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉంగత్ర్తద నీరు రావటంలో కొంచెం ఆలస్యం అవటంవల్ల నీరు సప్లయి చాలలేదని మార్చి 15 వ తేది నుంచీ పుష్కలంగా సప్లయి అవుతున్న...

కైకలూరు తాలూకా పర్యటన

[illegible]

...దని, ఏప్రిల్ 30 వరకు నీటి సప్లయికి ఆటంకం కలగదనీ, ఈ ప్రదేశానికి జాగ్రత్తగా ... నీరు ... కాల్వలద్వారా ఎంత సప్లయి కావాలి అన్నది చూడటంలో అనుభవం చాలక కొంత ఆటంక కుర్పడినదనీ, ఇంక ఇబ్బందులు రావని చెప్పారు.

అక్కడినుండి ముఖ్యమంత్రి పడాలి గ్రామం వెళ్ళి అక్కడ నేత కార్మికుల విజ్ఞప్తి స్వీకరించారు. అక్కడ నేతా సంఘానికి అనుమతివ్వంచ వలసినదిగా కోరగా యీ వారంలో శ్రీ ఉద్యన్న కోరికపై ఇంకొక 50 సంఘాలకు అనుమతి ఇవ్వాలని నిశ్చయించామనీ, రిజిస్ట్రార్ కు దరఖాస్తు పెట్టుకోమనీ చెప్పారు.


లింగాల వంతెన

తర్వాత లింగాల వద్ద వంతెన సంఘం స్వాగతమిస్తూ తమ గ్రామానికి రాకపోకలకు కాలువపై వంతెన లేకపోవటంచేత చాలా యిబ్బందిగా ఉందనీ వంతెన నిర్మాణానికి రు 40 వేలు అంచనా వేసి గత సంవత్సరం రు 30 వేలు గ్రామస్థుల నివ్వవలసినదిగా కోరగా తాము అందుకు సిద్ధపడి రూ 10 వేలు కట్టామనీ, మరొక పదివేలు గ్రామ పంచాయతీ యిస్తున్నదనీ, పదివేలు కాయకష్టం ద్వారా తీరుస్తామని తెలియజేయగా, వంతెనను మంజూరు చేసికూడా యింతవరకు పని ప్రారంభించ లేదనీ, మార్చి 31 లోగా ప్రారంభించక పోతే దాని గ్రాంటు పోతుందని తెలియజేశారు.

ముఖ్యమంత్రి, దాని నిర్మాణావశ్యకత తెలుస్తున్నదంటూ పని వెంటనే మొదలుపెట్టించమని జిల్లా కలెక్టరుకు ... తాము ఆదేశిస్తామని భయపడనక్కరలేదనీ హామీ యిచ్చారు. ముఖ్యమంత్రి అక్కడినుండి సెరికెస్తూ దెం వెళ్ళగా అక్కడ పేట తోరణములతో ఘన స్వాగతం యిచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల కష్టాలు యీ దేరినప్పుడే నిజమైన స్వాతంత్ర్య సిద్ధి అనీ, ప్రతివారికీ వారి వారి సమస్యల కొరకు ఉన్నారనీ దేశం సైతన్యవంతం అయినదనీ, కాంగ్రెస్ చేసిన పనినీ, చేస్తున్న పనినీ గుర్తించి గత ఎన్నికలలో ఘన విజయం చేకూర్చినందుకు కృతజ్ఞత తెలియజేశారు. దేశంలో అవిద్య, అనారోగ్యనిర్మూలనకు, అంతా కలిసి కృషి చేయాలని పల్లెల అభివృద్ధికి సమైక్యతతో కూటుబడవలసినదని కోరారు.

ముండవల్లి ఉన్నతపాఠశాల

ముండవల్లి గ్రామం హైస్కూల్లో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు. ముండవల్లి పంచాయితీ, హైస్కూలు సంఘం, ఉపాధ్యాయ బృందం, రైతులు, స్వాగతపత్రాలు సమర్పించారు. హైస్కూలు సంఘం యింకా రూ. 10,000 కట్టవలసి వున్నదనీ, యీ సంవత్సరం పంటలు దెబ్బతిన్నవనీ తాము కట్టజాలమనీ స్వాగతపత్రంలో తెలియజేశారు. ముఖ్యమంత్రి హైస్కూలు సంఘాన్ని పెం, నెలాఖరులోగా రూ. 2500 చెల్లించమనీ, అలా చేస్తే జిల్లాకలెక్టరుకు సిఫార్సుచేస్తామనగా వారు వెంటనే లిఖితపూర్వకమైన హామీని యిచ్చారు.





Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.